ఐపీవోకు కంపెనీలు క్యూ

ఒక్కరోజే సెబీకి 13 సంస్థల దరఖాస్తు

రూ.8,000 కోట్ల నిధుల సమీకరణే లక్ష్యం



స్టాక్ మార్కెట్లలో పెద్ద ఎత్తున ఐపీవో సందడి కనిపిస్తున్నది. దేశ ఆర్థికాంశాలతోపాటు, ఆయా రంగాలవారీగా పలు విషయాలు ఇందుకు దోహదం చేస్తున్నాయి. వచ్చే ఏడాది కూడా ఇదే జోష్.

-మునీశ్ అగర్వాల్, ఈక్విరస్ గ్రూప్

న్యూఢిల్లీ, అక్టోబర్ 1: దేశీయ స్టాక్ మార్కెట్లలో ప్రవేశించేందుకు కంపెనీలు అత్యంత ఆసక్తిని ప్రదర్శిస్తున్నాయి. ఈ క్రమంలోనే పబ్లిక్ ఇష్యూల కోసం క్యూ కడుతున్నాయి. సోమవారం ఒక్కరోజే మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీకి 13 సంస్థలు దరఖాస్తు చేసుకున్నాయి మరి. దాఖలైన ప్రిలిమినరీ పేపర్స్ వివరాల ప్రకారం ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)ల ద్వారా ఇవన్నీ రూ.8,000 కోట్ల నిధులను సమీకరించనుండగా, వీటిలో 4 కంపెనీల వాటానే సగం (రూ.4,000 కోట్లు)గా ఉండటం గమనార్హం. వ్యాపార విస్తరణ, రుణ భారం తగ్గింపు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, ప్రస్తుత భాగస్వాముల వాటాల తగ్గింపు లక్ష్యాలతో ఈ పబ్లిక్ ఇష్యూలకు సంస్థలు లైన్ కడుతున్నాయి.

ఫ్రెష్ ఇష్యూ-ఓఎఫ్ఎస్

ఐపీవోకు రావాలని చూస్తున్న కంపెనీలు ఫ్రెష్ ఇష్యూ, ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) మార్గాల ద్వారా నిధులను సమీకరించాలని భావిస్తున్నాయి. ఈ క్రమంలోనే విక్రమ్ సోలార్ ఐపీవో విలువ రూ.1,500 కోట్లదాకా ఉంటే, ప్రమోటర్ల ద్వారా 1.74 కోట్ల వరకు షేర్లను ఓఎఫ్ఎస్‌లో అమ్మనున్నారు. ఇక ఆదిత్యా ఇన్ఫోటెక్ ఐపీవో రూ.1,300 కోట్లుగా ఉన్నది. ఫ్రెష్ ఇష్యూ రూ.500 కోట్లుగా, ఓఎఫ్ఎస్ రూ.800 కోట్లుగా ఉన్నాయి. వరిందెర కన్‌స్ట్రక్షన్స్ ఐపీవో విలువ రూ.1,200 కోట్లు. ఫ్రెష్ ఇష్యూ రూ.900 కోట్లు, ఓఎఫ్ఎస్ రూ.300 కోట్లుగా ఉన్నాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఈపీసీ కంపెనీ విక్రాన్ ఇంజినీరింగ్ రూ.900 కోట్లు ఫ్రెష్ ఇష్యూ. మరో 100 కోట్లను ప్రమోటర్లు ఓఎఫ్ఎస్ మార్గంలో ఈక్విటీ షేర్లను అమ్మనున్నారు.

రూ.1.25 లక్షల కోట్లకు..

ఐపీవోల ద్వారా ఈ ఏడాదిలో ఇప్పటిదాకా దాదాపు రూ.64,000 కోట్ల నిధులను 62 సంస్థలు సమీకరించాయి. నిరుడుతో పోల్చితే 29 శాతం అధికం. గత ఏడాది మొత్తంగా 57 కంపెనీలు రూ.49,436 కోట్ల నిధులను సేకరించాయి. అయితే ఈ ఏడాది ఆఖర్లోగా హ్యుందాయ్ మోటర్ ఇండియా, స్విగ్గీ, ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ తదితర అరడజనుకుపైగా సంస్థలు ఐపీవోకు రావాలని చూస్తున్నాయి. ఇదే జరిగితే వీటన్నిటి విలువ రూ.60,000 కోట్లుగా ఉండనున్నది. దీంతో ఈ ఏడాది ఐపీవోల ద్వారా సమీకరించిన మొత్తాల విలువ సుమారుగా రూ.1.25 లక్షల కోట్లకు చేరనున్నది. ఒక్క హ్యుందాయ్ కంపెనీ పబ్లిక్ ఇష్యూ విలువే రూ.25,000 కోట్లుగా ఉండనున్నది. ఇది కార్యరూపం దాల్చితే దేశ చరిత్రలోనే అతిపెద్ద ఐపీవోగా రికార్డు సృష్టించనున్నది.

దరఖాస్తుల్ని చేసుకున్న సంస్థలివే..

- విక్రమ్ సోలార్
- ఆదిత్యా ఇన్ఫోటెక్
- వరిందెర కన్‌స్ట్రక్షన్స్
- అజక్స్ ఇంజినీరింగ్
- రహే ఇన్‌ఫ్రాటెక్
- విక్రాన్ ఇంజినీరింగ్
- వినే కార్పొరేషన్
- సంభవ్ స్టీల్ ట్యూబ్స్
- జరో ఐటీఎంఆర్
- ఆల్ టైమ్ ప్లాస్టిక్స్ లిమిటెడ్
- స్కోడా ట్యూబ్స్
- దేవ్ యాక్సలరేటర్

కరీంనగర్ గ్రానైట్ సంస్థ మిడ్‌వెస్ట్ కూడా..

హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు అందిస్తున్న గ్రానైట్ సంస్థ మిడ్‌వెస్ట్ స్టాక్ మార్కెట్లో లిస్ట్ కావడానికి సిద్ధమవుతున్నది. రూ.650 కోట్ల నిధుల సేకరణకు సంబంధించి మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తు చేసుకున్నది. కరీంనగర్‌లో అతిపెద్ద బ్లాక్ గెలాక్సీ గ్రానైట్ ప్లాంట్‌ను నిర్వహిస్తున్నది. తాజా షేర్లను జారీ చేయడంతో రూ.250 కోట్లను, ప్రమోటర్లకు చెందిన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో విక్రయించనుండటంతో మరో రూ.400 కోట్లు సేకరించాలని నిర్ణయించింది.

ఎఫ్‌అండ్‌వోకు స్పీడ్ బ్రేకర్లు

నిబంధనల్ని కఠినతరం చేసిన సెబీ • కొత్త విధివిధానాల ప్రకటన • నవంబర్ 20 నుంచి అమలు • వీక్లీ ఎక్స్‌పైరీలకు ఇండెక్స్ డెరివేటివ్స్

న్యూఢిల్లీ, అక్టోబర్ 1: అడ్డూ.. అదుపు లేకుండా దూసుకుపోతున్న ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్‌అండ్‌వో) ట్రేడింగ్‌కు మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ.. స్పీడ్ బ్రేకర్లను పెట్టింది. మంగళవారం ఈ మేరకు నిబంధనలను కఠినతరం చేస్తూ కొత్త విధివిధానాలను ప్రకటించింది. దశలవారీగా నవంబర్ 20 నుంచి ఇవి అమల్లోకి రానున్నాయి. మదుపరుల ప్రయోజనాల రక్షణార్థం, మార్కెట్ స్థిరత్వాన్ని మెరుగుపర్చడానికి చర్యలు తీసుకున్నట్టు సెబీ వర్గాలు చెప్తున్నాయి. ఈ క్రమంలోనే వీక్లీ బేసిస్‌కు ఎక్స్‌పైరీలను తగ్గించడం, ప్రతీ ఎక్స్చేంజ్‌కు తమ బెంచ్‌మార్క్ ఇండెక్స్‌ల్లో వీక్లీ ఎక్స్‌పైరీతో ఉన్న ఒకదానికి మాత్రమే డెరివేటివ్ కాంట్రాక్టులను అనుమతించడం వంటి కీలక నిర్ణయాలను సెబీ ఆచరణలో పెట్టబోతున్నది

రూ.15 లక్షలకు..: మార్కెట్‌లో పరిచయమవుతున్నప్పుడు డెరివేటివ్‌లలో మినిమం ట్రేడింగ్ విలువను రూ.15 లక్షలకు పెంచాలని సెబీ నిర్ణయించింది. ఆ తర్వాత రూ.20 లక్షలకు పెరగనున్నది. ప్రస్తుతం ఇది రూ.5-10 లక్షలుగానే ఉండటం గమనార్హం. 'వీక్లీ ఎక్స్‌పైరీలతో ఇండెక్స్ డెరివేటివ్ కాంట్రాక్ట్స్‌ను పెట్టడం, కాంట్రాక్ట్ పరిమాణాలను పెంచడంతో ట్రేడర్లను ఎఫ్‌అండ్‌వో సెగ్మెంట్‌కు దూరం చేయవచ్చునని సెబీ భావిస్తున్నది' అంటూ మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

ఎందుకీ చర్యలు?: ఎఫ్‌అండ్‌వోల్లో ట్రేడింగ్ చేస్తున్న దాదాపు 90 శాతం మందికి నష్టాలే వాటిల్లుతున్నాయి. అయినప్పటికీ ఏటేటా వీరి సంఖ్య పెరుగుతూనే ఉండటం ఆందోళనకరంగా మారింది. స్టాక్స్‌ను కొనడం, వాటిని అలాగే ఉంచుకోవడానికి బదులుగా ఎఫ్‌అండ్‌వో కాంట్రాక్ట్స్‌ల్లో డెడ్‌లైన్ ఉంటుంది. ఆ గడువులోగా మన అంచనాలు తప్పితే పెట్టిన పెట్టుబడులు పోయినట్టే. దీంతో దీనికి ట్రేడర్లు దూరంగా ఉండేలా నిబంధనల్ని సెబీ కఠినతరం చేస్తున్నది.

గ్రీన్ హైడ్రోజన్ కేంద్రంగా రాష్ట్రం: డిప్యూటీ సీఎం

హైదరాబాద్, అక్టోబర్ 1 (నమస్తేతెలంగాణ): గ్రీన్ హైడ్రోజన్ కేంద్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. విదేశీ పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన టోక్యోలోని యమానాషి హైడ్రోజన్ కంపెనీ ప్లాంట్‌ను సందర్శించారు. శాస్త్రవేత్తలు, కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ గురించి తెలుసుకున్నారు.

డిజిటల్ ఉమెన్ అవార్డులకు దరఖాస్తులు

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 1(నమస్తే తెలంగాణ): డిజిటల్ రంగంలో మహిళా పారిశ్రామిక వేత్తల విజయాలను గుర్తించి, వారిని మరింత ప్రోత్సహించేందుకు టీహబ్, వీ హబ్ సహకారంతో షీ ది పీపుల్ సంస్థ డిజిటల్ ఉమెన్ అవార్డుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. డిజిటల్ రంగంలో ఔత్సాహిక మహిళలు దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. 2024 ఎడిషన్ అవార్డుల కోసం ఈ లింకులో (https://docs.google.com/forms/) సంప్రదించాలన్నారు.

నాబార్డ్ సీజీఎంగా ఉదయ్ భాస్కర్

హైదరాబాద్, అక్టోబర్ 1(నమస్తే తెలంగాణ): నాబార్డ్ తెలంగాణ ప్రాంతీయ కార్యాలయం చీఫ్ జనరల్ మేనేజర్‌గా బీ ఉదయ్ భాస్కర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఏపీలోని నెల్లూరు జిల్లాకు చెందిన ఈయనకు నాబార్డ్‌లో 31 సంవత్సరాల అనుభవం ఉంది.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చు.

ఇ-టెండర్ నోటీస్ నెం.C.E.221/ELS/LGD/RC/383/24-25/04, తేదీ: 30-09-2024

దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ సంతకందారు అనుభవం గల కాంట్రాక్టర్ల నుండి ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.:01, టెండర్ నెం.& తేదీ: C/E.221/ELS/LGD/RC/383, తేదీ: 30-09-2024, పని పేరు: ఎలక్ట్రిక్ లోకోమోటివ్స్ యొక్క వివిధ తయారీల రూఫ్ మౌంటెడ్ CAB AC యూనిట్స్ మరమ్మతులు మరియు రీకండీషనింగ్. **సుమారు విలువ:** రూ.28.80,486.20, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 57,600/-, **టెండర్ ఫారం ధర:** రూ. లేదు, **పూర్తిచేయు కాలం:** 24 నెలలు, **ముగింపు మరియు తెరచు తేది మరియు సమయం:** 22-10-2024 న 15.00 గం. మరియు 22-10-2024న 15.15 గం.

ఆఫర్ చెల్లుబాటు: టెండర్ తెరచు తేదీ నుండి 63 రోజులు.

టెండర్ డాక్యుమెంట్ దాఖలు:**www.ireps.gov.in** వద్ద IREPS వెబ్‌సైట్ ద్వారా.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ELS, లాలాగూడ, సికింద్రాబాద్

ఇ-టెండర్ నోటీస్ నెం. 16 నుండి 17

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (మెయింటెనెన్స్), గుంటూరు వారు భారత రాష్ట్రపతి తరపున IREPS పోర్టల్ **www.ireps.gov.in** ద్వారా దిగువ ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.:01, **టెండర్ టైటిల్:** గుంటూరు డివిజన్: i) DEN/North/GNT అధికార పరిధిలో స్టేషన్ బిల్డింగ్స్ సర్క్యులేటింగ్ ఏరియా మెరుగుదల. ii) DEN/North/GNT అధికార పరిధిలో స్టేషన్ బిల్డింగ్స్ వద్ద బస్‌టైప్, లోరూఫ్ షెల్టర్స్ మరియు COPs ఏర్పాటుచేయుట మరియు iii) DEN/North/GNT అధికార పరిధిలో స్టేషన్ బిల్డింగ్స్ ప్లాట్‌ఫాం అన్నింటి వద్ద జెంట్స్ టాయిలెట్స్, లేడీస్ టాయిలెట్స్ మరియు దివ్యాంగజన్ టాయిలెట్స్‌కు మెరుగుదల-విద్యుత్ ఏర్పాట్లు. టెండర్ రిఫరెన్స్ నెం: GNT-E.16.2024-25, తేది: 27.09.2024. **సుమారు విలువ:** రూ.58,78,499.27, **బయానా:** రూ. 1,17,600/-, **టెండర్ ఫారం ధర (వాపసు రాదు):** 0/-.

క్ర.సం:02, **టెండర్ టైటిల్:** Sr.DEN/Co-ord/GNT సెక్షన్‌లో స్టేషన్స్ మరియు సర్వీస్ బిల్డింగ్స్‌కు మెరుగుదల. టెండర్ రిఫరెన్స్ నెం.: GNT-E.17. 2024-25, తేది:27.09.2024. **సుమారు విలువ:** రూ.13,63,938.39, **బయానా:** రూ. 27,300/-, **టెండర్ ఫారం ధర (వాపసు రాదు):** 0/-

ఇ-బిడ్ల ఆన్‌లైన్ దాఖలు చివరి తేది: 21-10-2024న 15.30 గం.వరకు.

ఏదేని తదుపరి సమాచారం/ సవరణ ఇ-పోర్టల్ **www.ireps.gov.in**లో ప్రచురించబడును.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/M/ గుంటూరు

ఇ-టెండరు ప్రకటన

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (మెయింటెనెన్స్), గుంటూరు వారు GEM పోర్టల్: **https://gem.gov.in** ద్వారా దిగువ ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.01. **టెండర్ టైటిల్:** 03 సంవత్సరాల కాలానికి గుంటూరు డివిజన్‌లో సూపర్‌వైజర్ ఇన్‌చార్జ్/ NLPD & సూపర్‌వైజర్ ఇన్‌చార్జ్/ VKN డిపోల అధికార పరిధిలో వైఫల్యాలకు హజరగుట/అసెట్స్ నిర్వహణ కొరకు కనీసం 2 టన్నుల సామర్థ్యం (GVW)గల లైట్ కమర్షియల్ వెహికిల్ (పిక్-అప్ మెటీరియల్ వ్యాన్/మినీ ట్రక్) 2 నెం.లు అద్దెకు తీసుకొనుట. **టెండరు రిఫరెన్స్ నెం.** GEM/2024/B/5456096, **తేది:30-09-2024 సుమారు విలువ:** రూ. 45,02,880.00/-* **బయానా డిపాజిట్:** రూ. 90,100.00/-, **టెండరు డాక్యుమెంట్ ధర:** లేదు. **టెండరు ఫారం ధర** (వాపసు రానిది): రూ.0.

ఇ-బిడ్ల ఆన్‌లైన్ దాఖలు కొరకు చివరి తేది మరియు సమయం: 22-10-2024న 11.00 గంటల వరకు.

ఏదేని తదుపరి సమాచారం/ సవరణ ఇ-పోర్టల్: **https://gem.gov.in**లో మాత్రమే ప్రచురించబడుతుంది.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/M/ గుంటూరు

ఇ-టెండర్ నోటీస్ నెం. GNT/E.14/TrD/2024-25

దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ సంతకందారు 25-10-2024న 15.30 గం.వరకు కాంట్రాక్టర్ల నుండి ఇ-టెండర్లు కోరబడుచున్నారు.

క్ర.సం.01. టెండర్ టైటిల్: గుంటూరు డివిజన్ - ఐడెంటిఫైడ్ క్రిటికల్ లొకేషన్స్ వద్ద స్టాప్ సిగ్నల్ ముందు IOL పిట్టింగ్. **టెండరు రిఫరెన్స్ నెం.** GNT/E.14/TRD/2024-25, **తేది:30-09- 2024 సుమారు విలువ:**రూ. 92,51,684.15/- **బయానా డిపాజిట్:** రూ. 1,85,100/-, **టెండరు ఫారం ధర** (వాపసు రానిది): రూ.0.

ఇ-బిడ్ల ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేది మరియు సమయం: 25-10-2024న 15.30 గం.

ఏదేని సవిరమైన సమాచారం కొరకు 01-10-2024 నుండి 25.10.2024న 15.00 గం.వరకు వెబ్‌సైట్ **www.ireps.gov.in**కు లాగాన్ అవ్వండి.

ఏదేని తదుపరి సమాచారం/ సవరణ ఇ-పోర్టల్ **www.ireps.gov.in**లో ప్రచురించబడును.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్, గుంటూరు

A1246

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

ఐస్‌బర్గ్ మరో 25 అవుట్‌లెట్లు

హైదరాబాద్, అక్టోబర్ 1: దేశంలో తొలి ఆర్గానిక్ ఐస్‌క్రీం బ్రాండ్ ఐస్‌బర్గ్ విస్తరణ బాట పట్టింది. వచ్చే రెండేండ్లకాలంలో మరో 25 అవుట్‌లెట్లను తెరువాలనుకుంటున్నట్లు కంపెనీ ఫౌండర్, సీఈవో సుహాస్ శెట్టి తెలిపారు. వ్యాపార విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో తన 73వ రిటైల్ అవుట్‌లెట్‌ను దసరా పండుగ సీజన్‌లో ప్రారంభించనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఉన్న రిటైల్ అవుట్‌లెట్లలో 64 ఫ్రాంచైజ్ స్టోర్లు కాగా, 8 సొంతంగా అవుట్‌లెట్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే రెండేండ్లకాలంలో మరో 25 సొంత అవుట్‌లెట్లను తెరువాలనుకుంటున్నట్లు, వీటిలో ఒక్క హైదరాబాద్‌లోనే 10, మిగతా 15 స్టోర్లను తెలంగాణతోపాటు ఏపీల్లోనూ నెలకొల్పబోతున్నట్లు ప్రకటించారు. అలాగే గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.14 కోట్లుగా నమోదైన టర్నోవర్, 2025-26 నాటికి రూ.100 కోట్లకు చేరుకుంటుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.

నెమ్మదించిన జీఎస్టీ వసూళ్లు

సెప్టెంబర్‌లో రూ.1.73 లక్షల కోట్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 1: గత కొన్ని నెలలుగా రికార్డు స్థాయిలో దూసుకుపోయిన వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) వసూళ్లు నెమ్మదించాయి. గత నెలకుగాను రూ.1.73 లక్షల కోట్లు వసూలైనట్లు కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో వసూలైన రూ.1.63 లక్షల కోట్లతో పోలిస్తే 6.5 శాతం అధికమని పేర్కొంది. ఆగస్టు నెలలో వసూలైన రూ.1.75 లక్షల కోట్ల కంటే ఇది తక్కువ. గత 40 నెలల్లో ఇంతటి తక్కువ స్థాయిలో వృద్ధిని నమోదు చేసుకోవడం ఇదే తొలిసారి. దేశీయంగా వసూళ్లు తగ్గుముఖం పట్టడం, దిగుమతులు కూడా నిరాశాజనకంగా ఉండటం వల్లనే గత నెల వసూళ్లలో వృద్ధి సింగిల్ డిజిట్‌కు పరిమితమైందని పన్ను విశ్లేషకులు చెబుతున్నారు. గత నెలలో దేశీయ వ్యాపార కార్యకలాపాల ద్వారా రూ.1.27 లక్షల కోట్ల ఆదాయం సమకూరగా, దిగుమతులపై రూ.45,390 కోట్లు లభించాయి. అలాగే రిఫండ్ రూపంలో రూ.20,458 కోట్లు చెల్లింపులు జరిపింది.

పలు రాష్ట్రాల్లో ప్రతికూల వృద్ధి

గత నెలలో పలు రాష్ట్రాల్లో జీఎస్టీ వసూళ్లలో ప్రతికూల వృద్ధి నమోదైంది. మణిపూర్‌లో అత్యధికంగా 33 శాతం వృద్ధిని నమోదు చేసుకోగా, గుజరాత్‌లో స్వల్పంగా పెరిగాయి. తెలంగాణలో ఒక్క శాతం అధికమవగా, రాజస్థాన్‌లో 2శాతం, ఉత్తరప్రదేశ్ 3 శాతం, తమిళనాడు, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌లో 5 శాతం చొప్పున పెరిగాయి.

బయోఏషియా- 2025 లోగో ఆవిష్కరణ

హైదరాబాద్, అక్టోబర్ 1(నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించనున్న బయో ఏషియా-2025 సదస్సు లోగోను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంగళవారం సచివాలయంలో ఆవిష్కరించారు. ఫిబ్రవరి 24-26 తేదీల్లో హైటెక్స్‌లో నిర్వహించే ఈ అంతర్జాతీయ సదస్సులో 50 దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారని మంత్రి తెలిపారు. లైఫ్ సైన్సెస్, ఆరోగ్య సంరక్షణ, ఆరోగ్య సాంకేతిక రంగాల్లో వస్తున్న పరిణామాలను పునర్నిర్వచించే విధానాలపై చర్చలు జరుగుతాయని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఏటా లైఫ్ సైన్సెస్ రంగంపై బయో ఏషియా అంతర్జాతీయ వార్షిక సదస్సు నిర్వహించడం ఆనవాయితీ. వచ్చే ఏడాది సదస్సు 22వది. మరోవైపు, దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో స్వీడన్‌కు చెందిన లైఫ్ సైన్సెస్ రంగానికి చెందిన ప్రతినిధులు సమావేశమయ్యారు. తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను అన్వేషించాలని, ప్రభుత్వంతో కలిసిరావాలని మంత్రి వారికి సూచించారు.

రాష్ట్రానికి వరదసాయం 416 కోట్లు

- **నిధులు విడుదల చేసిన కేంద్ర హోంశాఖ**
- **ఎన్డీఆర్ఎఫ్ నిధుల్లో మొండిచేయి**
- **ఏపీ కేటాయింపుల్లో సగం కూడా ఇవ్వలే**
- **8మంది ఎంపీలను ఇస్తే.. ఇచ్చింది గుండుసున్నా**
- **బీజేపీపై హరీశ్‌రావు ఫైర్**

హైదరాబాద్, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ): వరద సాయంలో రాష్ట్రానికి మళ్లీ అన్యాయం జరిగింది. ఇటీవలి వరదలతో ప్రభావితమైన 14 రాష్ట్రాలకు కేంద్ర హోం శాఖ మంగళవారం కేంద్ర విపత్తు సహాయ నిధి (ఎన్డీఆర్ఎఫ్) నుంచి నిధులు విడుదల చేసింది. మొత్తం రూ.5,858.60 కోట్లను ఎన్డీఆర్ఎఫ్‌లో కేంద్ర వాటాగా కేటాయించింది. ఇందులో తెలంగాణకు రూ.416.80 కోట్లు మాత్రమే ప్రకటించింది. వరదలతో ఏపీతో సమానంగా తెలంగాణ నష్టపోయిన సంగతి తెలిసిందే. కానీ కేంద్రం ఏపీకి వెయ్యి కోట్లు ఇచ్చి, తెలంగాణకు మాత్రం కనీసం అందులో సగం కూడా ఇవ్వలేదు. రూ.10 వేల కోట్ల నష్టం వాటిల్లిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక ఇచ్చింది. ఎన్డీఆర్ఎఫ్ నిధులు ఉదారంగా ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర బృందాన్ని కోరారు. కానీ కేంద్రం మళ్లీ మొండిచెయ్యి చూపించింది. 'అయినవారికి ఆకుల్లో.. కానివారికి కంచాల్లో' అన్నట్టుగా కేటాయింపులు ప్రకటించింది. తాజా కేటాయింపుల్లో.. అత్యధికంగా మహారాష్ట్రకు రూ.1,492 కోట్లు, ఏపీకి రూ.1,0 36 కోట్లు, అసోంకు రూ.716 కోట్లు, బీహార్ కు రూ.655.60 కోట్లు, గుజరాత్‌కు రూ.600 కోట్లు కేటాయించారు. కేంద్ర బృందాలు పర్యటించి ఇచ్చిన ప్రాథమిక నివేదిక ఆధారంగా ఈ నిధులు విడుదల చేస్తున్నట్లు కేంద్ర హోం శాఖ తెలిపింది.

ఇదేనా సబ్ కా వికాస్?

ఎన్డీఆర్ఎఫ్ కేటాయింపుల్లో తెలంగాణకు కేంద్రం అన్యాయం చేసింది ని హరీశ్‌రావు మండిపడ్డారు. రాష్ట్రానికి వరద సాయం రూ.416 కోట్లు కేటాయించడంపై ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. 'తెలంగాణ బీజేపీకి 8 ఎంపీ సీట్లు ఇస్తే రాష్ట్రానికి ఒరిగిందేమిటి? కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు గుండు సున్నా. స్టేట్ స్పెసిఫిక్ గ్రాంట్లలో తెలంగాణకు మొండిచెయ్యి, ఎన్డీఆర్ఎఫ్ నిధుల కేటాయింపుల్లో ఆంధ్రతో పోల్చితే సగం కంటే తక్కువ కేటాయింపులు. ఇదే నా సబ్‌కా సాథ్.. సబ్ కా వికాస్?' అని ప్రశ్నించారు.

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్‌లో 600 పోస్టులు

హైదరాబాద్, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ): డైరెక్టర్, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ పరిధిలో 600 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ తాజాగా అనుమతులు ఇచ్చింది. ఇందులో సివిల్ సర్జన్ 124, డెంటల్ అసిస్టెంట్ సర్జన్ 7, స్టాఫ్ నర్సులు 272, గ్రేడ్-2 ఫార్మసిస్ట్ 99, గ్రేడ్-2 ల్యాబ్ టెక్నీషియన్ 34, నర్సింగ్ మిడ్ వైఫ్ 54, రేడియోగ్రాఫర్ 5, డెంటల్ టెక్నీషియన్ 3, డెంటల్ హైజినిస్ట్, ఆడియోమెట్రిక్ టెక్నీషియన్‌లో ఒక్కో పోస్టు చొప్పున ఉన్నాయి.

బీఈడీ ఫైనలియర్ విద్యార్థులకు అవకాశం ఇవ్వండి

హైదరాబాద్, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ): డీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం బీఈడీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ప్రత్యేక అవకాశం ఇవ్వాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల రూన్సీ కోరారు. 55 రోజుల్లోనే డీఎస్సీ నియామకాలు పూర్తి చేయడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. అయితే.. డీఎస్సీ రాయడానికి బీఈడీ సెకండియర్ విద్యార్థులకు అవకాశం ఇచ్చారని గుర్తు చేశారు. అయితే సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయ్యే నాటికి ఉస్మానియా, శాతవాహన, ఇతర యూనివర్సిటీల్లో చదువుతున్న విద్యార్థులకు వార్షిక పరీక్షలు పూర్తి కావని తెలిపారు. ఫలితాలు రాక ముందే సర్టిఫికెట్స్ పొందే అవకాశం లేదని పేర్కొన్నారు.

తప్పులు సరిదిద్దని టీజీపీఎస్సీ

హైదరాబాద్ అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ): పరీక్షల నిర్వహణలో గత వైఫల్యాల నుంచి టీజీపీఎస్సీ తప్పులు సరిదిద్దుకోవడంలేదని, అదే విధమైన నిరక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నదంటూ మంగళవారం హైకోర్టులో వాదనలు జరిగాయి. గ్రూప్-1 ప్రాథమిక కీలో 7 ప్రశ్నలకు సమాధానాల్లో తప్పులున్నాయని వాటిని సవరించాలన్న వినతులను పట్టించుకోకపోవడాన్ని సవాలు చేస్తూ పలువురు అభ్యర్థులు రెండు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ పుల్ల కార్తీక్ విచారణ చేపట్టారు. టీజీపీఎస్సీ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నదని పిటిషనర్ల తరపు న్యాయవాదులు జీ శివ, జై సుధీర్ వాదించారు. టీజీపీఎస్సీ వాదనల నిమిత్తం విచారణ మూడో తేదీకి వాయిదా పడింది.

అధిక వర్షపాతంతో ముగిసిన నైరుతి

హైదరాబాద్, అక్టోంబర్ 1 (నమస్తే తెలంగాణ): 2024 రుతుపవనాల సీజన్ సాధారణం కన్నా 7.6 శాతం అధిక వర్షపాతంతో ముగిసిందని ఐఎండీ మంగళవారం తెలిపింది. ఈ సీజన్‌లో రాజస్థాన్, గుజరాత్, పశ్చిమ మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో అధిక వర్షపాతం నమోదైందని పేర్కొన్నది. నైరుతి రుతుపవనాల సీజన్ అధికారికంగా సెప్టెంబర్ 30న ముగిసిందని తెలిపింది. దేశంలో 934.8 మిమీ వర్షపాతం నమోదైందని, దీర్ఘకాలిక సగటులో 2 020 తర్వాత 108% అత్యధికంగా నమోదైంది.

WINNING THE AUDIENCE HEARTS నేడే చూడండి

దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00 (టికెట్ ధర: 175/-, 110/-, 55/-)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15 (టికెట్ ధర: 150/-, 100/-, 50/-)
మెగా 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00 (టికెట్ ధర: 150/-, 100/-)
వెంకటేశ్వరముణిధ్యాపతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00 (టికెట్ ధర: 150/-, 100/-, 50/-)
ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఫూట్ 11.00,2.00,6.00,9.00 (టికెట్ ధర: 150/-, 100/-)
భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00 (టికె